## నీలగిరి నిత్యపద్యం

మెట్టినింటనుండి పుట్టింటికేగేను
పడతులంతగూడి పరవశించి
అమ్మ,నాన్న,చెల్లి యక్క,తమ్ముడితోడ
సద్దులబతుకమ్మ సంబరముగ

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు


RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక




## విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 174 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 1-10-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00

# ట్రంప్ మరో టారిఫ్ బాంబ్..

- కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం
- కలప, ఫర్నీచర్‌పై 10శాతం సుంకాల విధింపు

**వాషింగ్టన్,** సెప్టెంబర్30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు. ఇటీవల చెప్పినట్టుగానే.. కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత మోగించారు. కలపపై 10 శాతం.. కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను విధించారు. ఈ సుంకాలు అక్టోబర్ 14 నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా జాతీయ భద్రత, దేశీయ తయారీని పెంచడంలో భాగంగా ట్రంప్ టారిఫ్‌లను వరుసగా పెంచుతున్నారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ -మిగతా 2 లో



# పాకిస్థాన్‌లో భారీ పేలుడు..

- ఎనిమిది మంది మృతి..
- 20 మంది వరకు గాయం
- షాకింగ్ వీడియో

**న్యూఢిల్లీ**
పాకిస్థాన్ లో భారీ పేలుడు సంభవించింది. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని క్వెట్టా లో జరిగిన ఈ పేలుడులో పలువురు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు.క్వెట్టాలోని జర్గున్ రోడ్ లోని గల పాక్ ఫ్రంటియర్ కోర్ ప్రధాన కార్యాలయం సమీపంలో మంగళవారం ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి సమీపంలోని భవనాలు, ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 8 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మంది వరకూ గాయపడ్డారు. పేలుడు తర్వాత ఆ ప్రాంతంలో కాల్పులు శబ్దం కూడా వినిపించినట్లు స్థానికులు తెలిపారు.
-మిగతా 2 లో



## సీఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ


- శాలువా కప్పి అభినందించిన రేవంత్ రెడ్డి
- ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి

**హైదరాబాద్,**
ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. -మిగతా 2 లో

# రూ. 50 వేలు దాటితే నగదు సీజ్!

- అత్యవసరమైతే ఆధారులు చూపాలి
- తక్కువ మొత్తం అయితే రెవిన్యూ ఆఫీసర్ల వద్ద జమా
- ఎక్కువ డబ్బు అయితే ఐటీ,జీఎస్టి శాఖ ద్వారా కోర్టుకు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

## మొదలైన ఎన్నికల తనిఖీలు



హైదరాబాద్ సెప్టెంబర్30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
రాష్ట్రంలో పంచాయతీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ అమలులోకి రావడంతో పాటు ఎన్నికల కోడ్ కూడా అమలైంది. ఈ నేపథ్యంలో, ఎన్నికల అధికారులు నగదు రవాణాపై కఠిన నిబంధనలు విధించారు. దీనిలో భాగంగా, రూ. 50 వేలకు మించి నగదు తీసుకెళ్లేందుకు సరైన ఆధార పత్రాలు తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు.

**నగదు రవాణా నిబంధనలు**
ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున, ప్రయాణంలో రూ. 50 వేల వరకు మాత్రమే వెంట ఉంచుకోవడానికి అనుమతి ఉంటుంది. అంతకన్నా ఎక్కువ మొత్తం ఉండి, దానికి సంబంధించిన సరైన పత్రాలు లేకపోతే పోలీసులు ఆ నగదును సీజ్ చేస్తారు.
**తక్కువ మొత్తం (రూ. 50 వేలపైన):** తనిఖీల్లో పట్టుబడిన తక్కువ మొత్తంలో ఉన్న నగదును రెవిన్యూ అధికారుల వద్ద -మిగతా 2 లో



# పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మార్గం..

- గాజాపై ట్రంప్ ఫార్ములాను స్వాగతించిన భారత్

**న్యూఢిల్లీ**
ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు కీలక ముందడుగు పడిన విషయం తెలిసిందే. గాజాలో యుద్ధం ముగింపుకు ట్రంప్ సూచించిన 20 సూత్రాల శాంతి ఫార్ములాకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ట్రంప్ ప్లాన్‌ను పలు దేశాలు స్వాగతిస్తున్నాయి. తాజాగా గాజాపై ట్రంప్ ప్రణాళికను భారత్ కూడా స్వాగతించింది.గాజాలో యుద్ధం ముగించేందుకు ట్రంప్ చేసిన ప్రణాళికను స్వాగతిస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ట్రంప్ ప్రణాళిక పశ్చిమాసియాలో దీర్ఘకాలిక శాంతికి మార్గమని పేర్కొన్నారు. యుద్ధం ముగించి శాంతిని నెలకొల్పే ఈ ప్రయత్నానికి అందరూ మద్దతు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఆ పోస్టు వైరల్ అవుతోంది.ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గాజాలో యుద్ధం -మిగతా 2 లో

# బీహార్‌లో 7.42 కోట్ల ఓటర్లు..

- సిర్ ప్రక్రియ విజయవంతమైందన్న ఈసీ



**పాట్నా**
బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. ఆ రాష్ట్ర ఓటర్లకు చెందిన తుది జాబితాను మంగళవారం రిలీజ్ చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నేపథ్యంలో వెల్లువెత్తిన అభ్యర్థనలకు స్పందించిన ఎన్నికల సంఘం, అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత మంగళవారం రాష్ట్ర ఓటర్లకు చెందిన తుది జాబితాను ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికలకు చెందిన తేదీలను వెల్లడించే సమయం ఆసన్నమవుతున్న నేపథ్యంలో.. బీహార్‌కు చెందిన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఓటర్ల జాబితా గురించి ఫేస్‌బుక్ అకౌంట్‌లో ప్రకటన చేశారు. voters.eci.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి ప్రజలు తమ పేర్లను పరిశీలించుకోవచ్చు అని సోషల్ మీడియా పోస్టులో ఎన్నికల సంఘం అధికారి పేర్కొన్నారు.బీహార్ ఓటర్ల జాబితా -మిగతా 2 లో

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా

- మీరు చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం
- బీఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పీసీసీ చీఫ్



**హైదరాబాద్,** సెప్టెంబర్30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన మంగళవారం మీడియా సమావేశంలో -మిగతా 2 లో



## కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్

- ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక కృషి
- నగరంలో ట్రాఫిక్ కష్టాలపైనా ఫోకస్
- నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్

హైదరాబాద్, సెప్టెంబర్30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు.
-మిగతా 2 లో

# హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

## ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి

- స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం
- సర్కార్‌పై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట, సెప్టెంబర్30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. సిద్దిపేట -మిగతా 2 లో

## అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

- దసరా అయినా రూల్స్ తప్పవన్న జీహెచ్‌ఎంసీ కమిషనర్




**హైదరాబాద్**
మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్‌ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్‌ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ రోజు దసరా కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్‌ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని
-మిగతా 2 లో

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

- సూర్యప్రభ,చంద్రప్రభ వాహనాలపై స్వామివారు
- డ్రైఫ్రూట్స్‌తో స్నపన తిరుమంజనం



**తిరుమల**
తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు తుదిదశకు చేరుకున్నాయి. ఉదయం సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీమలయప్పస్వామి రాత్రి చంద్రప్రభ వాహనంపై నవనీత కృష్ణుడి అలంకారంలో భక్తులను కటాక్షించారు. చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండటం విశేషం. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. వాహన సేవకు
-మిగతా 2 లో

## 2025 అక్టోబర్ 1, బుధవారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం
తిథి
నవమి: సెప్టెంబర్ 30 6:06 PM Oct 1 7:01 PM
దశమి: Oct 1 7:01 PM Oct 2 7:11 PM
నక్షత్రం
పూర్వాషాఢ: Sep 30 6:17 AM Oct 1 8:06 AM
ఉత్తరాషాఢ: Oct 1 8:06 AM Oct 2 9:13 AM
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: 4:34 - 5:22 AM
అమృతకాలం: 2:30 - 4:10 AM
అభిజిత్ ముహూర్తం: Nil
అశుభ సమయాలు
రాహుకాలం: 12:05 - 1:34 PM
యమగండం: 7:39 - 9:07 AM
గుళికా: 10:36 AM - 12:05 PM
దుర్ముహూర్తం: 11:42 AM - 12:29 PM
వర్జ్యం: 4:28 PM - 6:08 PM

# అబ్దుల్లాపూర్ మెంట్ మండల నాయకులతో సమావేశమైన జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు,సెప్టెంబర్30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండల లోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త కిషన్ గౌడ్ ఆధ్యర్యంలో నిర్వహించి నా ముఖ్య నాయకుల సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు లిమంచిరెడ్డి కిషన్ రెడ్డి సమావేశమయ్యారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాయకులు అన్ని విధాలుగా కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తుత



కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి, అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులతో చర్చించారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క బాకీ కార్డు గూర్చి వివరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఐక్యంగా పనిచేసి, స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు కట్టుబడి ఉండాలని మంచిరెడ్డి నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు జక్కా రాంరెడ్డి ,నోముల జగదీశ్ ,పూజారి చక్రవర్తి గౌడ్ ,కోట వెంకట్ రెడ్డి తోర్పునూరి ధనుంజయ గౌడ్ ,చెరుకు కిరణకుమార్ గౌడ్ ,సిక సాయికుమార్ గౌడ్ ,గౌరీశంకర్ ,రాధ కృష్ణ,రంగయ్య ,సురకంటి శ్రీనివాస్ రెడ్డి మొగుళ్ల జీవన్ రెడ్డి వివిధ గ్రామాల అధ్యక్షులు ,కార్యదర్శిలు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో ఈరోజు బతుకమ్మ మహోత్సవం

### చెరువు కట్ట వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



**తూప్రాన్, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తూప్రాన్ పట్టణంలోని పెద్ద చెరువు కట్ట వద్ద ఈరోజు బతుకమ్మ నిమజ్జన కార్యక్రమం జరగనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతిరూపమైన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని, వందలాది మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను నిమజ్జనం చేయనున్నారు. చెరువు పరిసరాల్లో శుభ్రత, భద్రత, విద్యుత్ వెలుగులు, నీటి ప్రవాహం వంటి అంశాలపై ప్రత్యేక ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఈ నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను ఈరోజు తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, మున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి కలిసి పరిశీలించారు. చెరువు ప్రాంతాన్ని సందర్శించి, ప్రజలు సౌకర్యంగా, సురక్షితంగా పాల్గొనగలిగేలా అన్ని ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రిసైడింగ్ అధికారుల స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణా






**దేవరకొండ సెప్టెంబర్ 30.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
ప్రిసైడింగ్ అధికారులు స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణా కార్యక్రమాన్ని అవగాహన చేసుకొని ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలని కొండమల్లేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుధీర్ కుమార్ కోరారు. స్థానిక కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొని శిక్షణ కార్యక్రమం ఆవశ్యకతను వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల కు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, పేపర్ సీల్ లో కవర్లు,అడ్రస్ ట్యాగులు ఇతర ఎన్నికల సామాగ్రిని ఎలా ఉపయోగించాలో అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ కట్టేబోయిన శ్రీనివాస్ యాదవ్ ప్రిసైండింగ్ అధికారులకు ఎన్నికల సమయంలో నిర్వహించిన విధులు వివిధ రకాల ఫారాలు, ప్రిసైడింగ్ ఆఫీసర్ డైరీ,బ్యాలెట్ పేపర్ ఎకౌంట్, ఏజెంట్ల నియామకం, వివిధ రకాల పేపర్ సీల్స్, ప్రిసైడింగ్ ఆఫీసర్ బాధ్యతలు విధుల గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ వి. రమేష్, సిబ్బంది డాక్ నాయక్,వినోద్ రెడ్డి, ప్రిసైడింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మకు ఘనంగా ఏర్పాట్లు



**ఆమనగల్, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్ పట్టణంలో బతుకమ్మ ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. చివరి రోజు ం సద్దుల బతుకమ్మ సందర్భంగా ం మున్సిపాలిటీ పరిధిలోని సుర సముద్రం చెరువు వద్ద నిమజన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. వందలాది మహిళలు పాల్గొననున్న నేపథ్యంలో, చెరువు పరిసర ప్రాంతాల్లో శుభ్రత, భద్రత, విద్యుత్ వెలుగులు, నీటి ప్రవాహం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. బతుకమ్మ నిమజన ఏర్పాట్లను జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. చెరువు ప్రాంతాన్ని సందర్శించి, మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహిళలు సౌకర్యంగా బతుకమ్మ నిమజనంలో పాల్గొనగలిగేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని సూచించారు.బతుకమ్మ పూల పరిమళాలతో ఆమనగల్ గగనతలాన్ని అలంకరించనున్న ఈ ఉత్సవం, సాంస్కృతిక వైభవానికి ప్రతిరూపంగా నిలుస్తోంది. ప్రజల ఆనందాన్ని రెట్టింపు చేస్తూ, తెలంగాణ సంప్రదాయాన్ని ప్రపంచానికి చాటేలా ఈ నిమజన మహోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కండె హరిప్రసాద్,కండె భాస్కర్, అప్పం శ్రీను, కాలే మల్లయ్య, తోట గిరి, మాజీ కౌన్సిలర్లు చెన్నకేశవులు, చెక్కల లక్ష్మణ్, దుర్గయ్య, గోరేటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.


# నర్సాపూర్‌లో ఘనంగా దసరా ఉత్సవాలు

### ఆర్ఎస్ఎస్ శతాబ్ది సందర్భంగా సేవా స్ఫూర్తికి నిదర్శనం



**దామచర్ల, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దామచర్ల మండలం నర్సాపూర్ గ్రామంలో ఈరోజు దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజలలో ఉత్సాహాన్ని నింపింది. 1925 నుంచి నేటి వరకు దేశంలో చోటుచేసుకున్న అనేక విపత్తుల్లో ఆర్ఎస్ఎస్ నిస్వార్థంగా సేవలందించిందని జిల్లా విభాగ ప్రచారక్ సత్యనారాయణ పేర్కొన్నారు.ఆర్ఎస్ఎస్ అంటే వ్యక్తినిర్మాణానికి పునాది అని, దేశం పట్ల గౌరవాన్ని పెంపొందించే భావన అని వివరించారు. జీతాలు లేకుండా స్వయంగా పనిచేసే సేవకులుగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు దేశానికి అంకితభావంతో సేవలందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ పాల్టియా స్వామి సమక్షంలో 15 మంది బాలురు, 14 మంది బాలికలు, ఇద్దరు తరుణులు ం మొత్తం 31 మంది పాల్గొన్నారు. దేశభక్తి, సేవా భావన, సాంస్కృతిక విలువలు పరిపుష్టి చేసేలా ఈ దసరా ఉత్సవం నర్సాపూర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఘనంగా దేవి శివన్నవరాత్రులు



**మంచాల, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని లోయపల్లి గ్రామంలో గత 20 సంవత్సరాలుగా దేవి శివన్నవరాత్రులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. దసరా పండుగ సందర్భంగా ఈరోజు అమ్మవారి సన్నిధిలో మాజీ సర్పంచ్ ఎల్లంకి అనిత నర్సింహా గౌడ్ కుటుంబ సతి సమేతంగా ఘనంగా పూజలు నిర్వహించారు. మహేశ్వరం వెంకటాచారి కుటుంబ సభ్యులతో పాటు అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# మువ్వలతో ముచ్చటగొలిపిన తొమ్మిదవ రోజు అలంకరణ



**కరీంనగర్, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రకాశం గంజిలోని రాచర్ల శ్రీదేవి రమేష్ గృహంలో నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈరోజు తొమ్మిదవ రోజు అమ్మవారిని మువ్వలతో అలంకరించగా, విశిష్ట శోభను చాటింది. అలంకరణను చూసిన భక్తులు నిర్వాహక కుటుంబాన్ని అభినందిస్తూ దేవిని దర్శించారు.

# దుర్గామాత ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు



**అచ్చంపేట, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అచ్చంపేట పట్టణంలోని టీచర్స్ కాలనీలో శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత దేవి ఉత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యజ్ఞ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి శ్రద్ధాభక్తులతో సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, భక్తులు పాల్గొని దేవి దర్శనం పొందారు.

# బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం

## పార్టీ బలోపేతంపై విశేష చర్చ




**మనోహరాబాద్, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు బక్క వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. పార్టీ బలోపేతం కోసం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పిటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలన్న లక్ష్యంతో, ప్రతి కార్యకర్త తమ వంతు కృషిగా ముందుకు రావాలని సమావేశంలో విశేషంగా చర్చించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి, భాషబోయిన చంద్రశేఖర్, అసెంబ్లీ కన్వీనర్ సాయి బాబా, మాజీ మండల అధ్యక్షుడు నరేందర్ చారి, సీనియర్ నాయకులు పురం మహేష్, ప్రభాకర్ గౌడ్, కొల్తూరి నరేష్ గౌడ్, కుంట మహేష్, నర్సింలు ముదిరాజ్, ఆంజనేయులు, వేణుగోపాల్ రెడ్డి, ఎల్. ప్రభాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సాయి కిరణ్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు సాదు సత్యనారాయణ, కిరణ్ కుమార్, చాకలి మల్లేష్, చర్లపల్లి రాజేష్ గౌడ్, మండల కార్యదర్శులు నర్సుగారి కృష్ణ, శ్రీకాంత్ యాదవ్, కొత్తూరు మల్లేష్ ముదిరాజ్, ఎర్రోళ్ల కృష్ణ, యువజన విభాగం నాయకులు కుమ్మరి నాగరాజు, ప్రణయ్, గిరీష్, శ్రీశైలం, వర్గంటి మురళి, ప్రశాంత్, బిక్షపతి, ఆంజనేయులు యాదవ్, ఆంజనేయులు ముదిరాజ్, తలారి రమేష్, ఏమా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

## సిపిఐ నేత బాల నరసింహా పిలుపు




**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణ చారి భవన్‌లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం టి నరసింహ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో, సిపిఐ పార్టీ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. మండల పరిషత్, జిల్లా పరిషత్, గ్రామపంచాయతీ, వార్డు స్థాయిలలో సిపిఐ అభ్యర్థులు పోటీకి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచే పార్టీగా, ఇల్లు లేని వారికి ఇండ్లు, జాగలేని వారికి స్థలాలు, గ్రామాల్లో అవినీతి అరికట్టడం, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం వంటి అంశాల్లో సిపిఐ పోరాటం కొనసాగుతుందని వివరించారు. ప్రజల, విద్యార్థుల, యువత, మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు హెచ్ ఆనంద్, రాష్ట్ర సమితి సభ్యులు కేశవ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా సంఘం నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ సమావేశం



**మంచాల, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మంచాల మండల బీజేపీ అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి హాజరై, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ స్థానాల్లో అన్ని గ్రామాల్లో పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని ప్రకటించారు. నాయకులు, కార్యకర్తలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు దాన్నే భాషయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీశైలం యాదవ్, జివిరాల పాండు, జక్క హరీష్, మండల ఉపాధ్యక్షులు యాట రమేష్, ప్రధాన కార్యదర్శులు వ్యతిరే జగదీశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు మెండు వెంకటరెడ్డి, కొంగర శేఖర్ రెడ్డి, నల్ల రమేష్, జిలమోని వెంకటేష్, అని రెడ్డి వెంకట్ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి, బండి రాజు గౌడ్, శ్రీశైలం, నెట్టు పాండు, పెద్దిరెడ్డి యాదగిరి రెడ్డి, పూర్ణ చందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై పుణ సమీక్ష చేసి ఎస్సీలకు న్యాయం చేయాలి

## బిఎస్సీ నాయకులు



**దేవరకొండ సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**

దేవరకొండ మండల కేంద్రంలో స్థానిక ఐబి బంగ్లాలో దేవరకొండ నియోజకవర్గం ఎస్సీ నాయకులు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లో ఎస్సీ రిజర్వేషన్ల ప్రకారం రిజర్వేషన్లు అమలు కావడంలేదని ఎస్సీలకు కేటాయించినటువంటి 15% కేటాయించకుండా అధికారులు నిర్లక్ష్యంగా ఎస్సీల పట్ల వ్యవహరించారు అనేది స్పష్టంగా కనిపిస్తా ఉన్నదని, ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా భారత రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 243 డి.అమెండ్మెంట్ 73 ప్రకారం ఎస్సీలకు కేటాయించినటువంటి 15 శాతాన్ని తగ్గించి అధికారులు ఎస్సిల పట్ల నిర్లక్ష్యంగా వివరించడం అనేది స్పష్టంగా కనిపిస్తా ఉన్నది కావున అధికారులు వెంటనే ఈ యొక్క రిజర్వేషన్లను పునసమీక్ష చేసి ఎలక్షన్ నోటిఫికేషన్ ఇవ్వాలని సందర్భంగా డిమాండ్ చేశారు . అదేవిధంగా గతంలో 1962లో ఎస్సీ నియోజకవర్గంగా ఉన్నటువంటి దేవరకొండ లో ఇప్పటివరకు ఎస్సీలకు సరైన గుర్తింపు లేదు అనేది స్పష్టంగా అర్థమైతా ఉన్నది అదేవిధంగా గత రెండు దశాబ్దాలుగా దేవరకొండ నియోజకవర్గంలో రాజకీయంగా ఎస్సీలకు సరైన అవకాశాలు ఇవ్వకుండా,గత రెండు దశాబ్దాలుగా దేవరకొండ నియోజకవర్గం లో ఎస్సీలకు రాజకీయంగా సరైన అవకాశాలు కల్పించడం లేదు అనేది వాస్తవం కాబట్టి ఇప్పటికైనా అధికారులు రూల్ అఫ్ రిజర్వేషన్ పాటిస్తూ అందరికీ సమన్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ ఎస్సీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా నేటి నుండి 9వ తారీకు వరకు దశలవారీగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతూఉంటదని, అధికారులు ఎస్సీలపై రిజర్వేషన్ పూర్తి స్థాయిలో సమీక్ష చేసి ఎస్సి లకు కేటాయించిన శాతాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసే విధంగా, అమలు చేసే వరకు కూడా మా పోరాటం చేసావని సందర్భంగా తెలియచేసారు . అదేవిధంగా నాలుగు మండలాల్లో ఎస్సీలకు మండల పరిషత్ లో అవకాశాలు లేకుండా జిల్లా పరిషత్ లో పరిషత్తులు అవకాశాలు లేకుండా చేసినటువంటి అధికారుల తీరును ఎండగడుతూ అవసరం అనుకుంటే రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాల్లో కూడా ఫిర్యాదు చేసి అధికారులను దోషులుగా ఆ కోర్టులో నిలబెడతామని తెలియజేశారు కాబట్టి వెంటనే అధికారులు దీనిపైన పునాసమీక్ష చేసి ఎస్సీలకు సరైన న్యాయం కల్పిస్తారని ఈసందర్భంగా కోరుతున్నాం అదేవిధంగా రేపు జరగబోయే ఎన్నికల్లో ఒకవేల అధికారులు కనుక ఇట్టి నిర్ణయం పైన వెనక్కి పునసమీక్ష చేయలేక పోతే వెంటనే ఎస్సీలు దేవరకొండ నియోజకవర్గం అందరూ కూడా రేపు జరగబోయే ఎలక్షన్ బహిష్కరించడమే కాకుండా ఎస్సీల ఉనికి కోసం ఎస్సీల ఆశాకత కోసం భారీ ఎత్తున సభలు కూడా నిర్వహించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంఘాల నాయకులు డా. ఏకుల రాజారావు,న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్, నల్ల వెంకటయ్య, ఏకుల సురేష్, చెన్నయ్య,నూనె సురేష్,ఎర్ర బిక్షపతి,ఎర్ర సైదులు,ఎర్ర అశోక్,పేర్ల జితేందర్,టైగర్ జీవా,యాదగిరి,రెవిల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





## మహిళల సాంప్రదాయ ఉత్సాహానికి వేదిక

**బోడుప్పల్, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలు ఉత్సాహంగా సమర్పించగా, వాటిలో ఉత్తమంగా ఎంపికైన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిని పల్లె మంగమ్మ, ద్వితీయ బహుమతిని అన్నందాసు మంజుల, మూడవ బహుమతిని ఎదుల రేణుక పొందారు. మిగతా మహిళలందరికీ గిఫ్ట్‌లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 13వ డివిషన్ మాజీ కార్పొరేటర్ దానగళ్ల అనిత యాదగిరి హాజరై, మహిళల సాంప్రదాయ నిబద్ధతను ప్రశంసించారు. బతుకమ్మ పండుగను ఎంతో ఇష్టంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకునే మహిళలు తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపమని పేర్కొన్నారు. డివిషన్ ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం అమ్మవారి దీక్షలో ఉన్నానని, నా డివిషన్‌లోని ప్రజలంతా కలసిమెలసి ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ, సద్దుల బతుకమ్మ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయని, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన మహిళా మణులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న దసరా, దీపావళి పండుగలను కూడా అందరూ కలిసి కట్టుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలో డివిషన్ అధ్యక్షులు గోపురాములు, కాలనీ ఉపాధ్యక్షులు నానాజీ, గౌరవ అధ్యక్షులు అన్నందాసు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి తుక్కోజి అమరేందర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి కిలారి అశోక్, సలహాదారులు రాజగోపాల్, కుమార స్వామి, శ్రీరాములు, బ్లాక్ ఇంచార్జ్‌లు సతీష్, వెంకటేష్, గొరిగే సంతోష్ కుమార్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణలో ఎన్నికలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి : కలెక్టర్




**వనపర్తి,సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**

ప్రస్తుతం జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో అతిక్రమణలకు చోటు ఇవ్వకుండా, ప్రశాంత వాతావరణలో ఎన్నికలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణ సహా పలు అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు రెండు విడతల్లో, గ్రామపంచాయతీ స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో అతిక్రమణలకు చోటు ఇవ్వకుండా, ప్రశాంత వాతావరణలో ఎన్నికలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను అందరూ విధిగా పాటించాలని, అలా పాటించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలకు లోబడి ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. ప్రచార కార్యక్రమాలకు అనుమతులను సంబంధిత తహసీల్దారుల నుంచి ముందస్తుగా తీసుకోవాలని సూచించారు. లౌడ్ స్పీకర్లకు సంబంధించి పోలీసు శాఖ వద్ద అనుమతులు తీసుకోవాలని, నిర్దేశించిన సమయం తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ లౌడ్ స్పీకర్లను వినియోగించడం కుదరదని తెలియజేశారు. మతపరమైన ప్రదేశంలో గానీ, పోలింగ్ కేంద్రాల వద్ద గాని, ప్రభుత్వ కార్యాలయాల వద్ద గాని ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం కోడ్ ఉల్లంఘన కిందికి వస్తుందని తెలిపారు. అదేవిధంగా సోషల్ మీడియాలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించే విధంగా పోస్టులు పెట్టడం కూడా నిషేధం అన్నారు. ఈ అంశాలన్నీ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ కార్యకర్తలకు తెలియజేసి ఎన్నికలు సజావుగా నిర్వహించుకునే విధంగా సహకరించాలని తెలియజేశారు. ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీస్ విధులకు ఆటంకం కలిగించకుండా, శాంతియుత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించుకునే విధంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులు ఎన్నికల విధులలో ఎల్లప్పుడూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా పనిచేస్తారని, కాబట్టి పోలీసు విధులకు ఆటంకం కలిగించకుండా సంయమనం పాటించాలని సూచించారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో పూర్తిస్థాయిలో శాంతిభద్రతలను కాపాడి ఒక్క కేసు కూడా నమోదు కాకుండా సహకరించాలన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు




**నల్లగొండ,సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నోడల్ అధికారులతో ఆమె సమావేశమయ్యారు.

ఎన్నికల నిర్వహణ విధులకు నియమించబడిన ఉద్యోగుల పూర్తి డేటాను తక్షణమే సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి డిఈఓ బొల్లారం బిక్షపతిని ఆదేశించారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అన్ని శాఖల అధికారులకు,సిబ్బందికి విధులు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలను సవ్యంగా నిర్వహించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వ వద్దని ఆమె ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు,శాఖల ద్వారా నిర్వహించే ఇతర పనులను సైతం ఎలాంటి జాప్యం లేకుండా నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా నోడల్ అధికారుల వారిగా వారు చేయవలసిన విధులపై సన్నద్ధతను, కార్యచరణ ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ గ్రామ పంచాయతీ ఎన్నికలను



సక్రమంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు వారి విధులకు సంబంధించి చెక్ లిస్ట్ ను రూపొందించుకోవాలని ,ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తించాలని, ముఖ్యంగా ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి సంబంధించి అన్ని కేటగిరీలలో పూర్తి వివరాలతో డేటాను వెంటనే సమర్పించాలని, 20 శాతం ఉద్యోగులు రిజర్వులో ఉండేలా చూడాలని, పోలింగ్ పర్సనల్ కు సంబంధించిన అంశాలన్నీ ముందే చూసుకోవాలని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ లు అందరికీ శిక్షణ ఇవ్వాలని, ఎన్నికల సామాగ్రి ని సామాగ్రి నోడల్ అధికారి ముందే తనిఖీ చేసుకోవాలని ,నామినేషన్లకు సంబంధించిన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతుల కల్పన ,కౌంటింగ్ ఏర్పాట్లు, కౌంటింగ్ సిబ్బంది నియామకం వంటి వాటిపై సంబంధిత నోడల్ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,జెడ్ పి సి ఈ ఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బొంగునూరి కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని భగత్ సింగ్ నగర్, బహదూర్‌పల్లి ప్రాంతాల్లో శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులతో కలిసి అర్చనలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు అందరికీ లభించాలని ఆకాంక్షించారు. ప్రతి మండపంలో యువత, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా, పండుగ శోభను మరింత అందంగా తీర్చిదిద్దుతున్న నిర్వాహకులను అభినందించారు. "శరన్నవరాత్రులు సమాజానికి ఐకమత్యం, శక్తి, స్ఫూర్తి నింపే పండుగ" అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భనలో కావాలి గణేష్, నరసింహ రెడ్డి, ప్రేమ్ కుమార్, సాదు యాదవ్, కుమార్ యాదవ్, ప్రుధ్వీ, శ్రీశైలం యాదవ్, గజ్జ జగన్ ముదిరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 డివిజన్ భగత్ సింగ్ నగర్‌లో దుర్గ మాత సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ దేవి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా. అవిజె జేమ్స్, లక్ష్మ రెడ్డి, సంజీవ రెడ్డి, రషీద్, కృష్ణ గౌడ్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొండల శ్రీనాథ్ రావు, డివిజన్ అధ్యక్షులు పండరి రావు, పెరిక శివ, నాగరాజు, వరద రాజు, అశోక్, శివకుమారి, మంజు, ఉమా, యువజన నాయకులు బాలు, శేఖర్, లక్ష్మణ్, రాజశేఖర్ కమిటీ సభ్యులు, బస్తి వాసులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీలో కన్నుల పండుగగా బతుకమ్మ ఉత్సవాలు



**ఆల్విన్ కాలనీ , సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
124 డివిజన్ ఆల్విన్ కాలనీ పరిధిలోని అంబిర్ చెరువు కట్ట, శివమ్మా కాలనీ రామాలయం వద్ద సోమవారం రాత్రి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ హాజరై, మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, "తెలంగాణ ఆచార సంప్రదాయాలను గౌరవిస్తూ మహిళలు బతుకమ్మ ఆడడం ఆనందదాయకం. అమ్మవారి ఆశీస్సులతో అందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలి" అని తెలిపారు. కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని పండుగకు శోభ పెంచారు. సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏవీసీఐ ఆధ్వర్యంలో అద్భుతంగా ఘనంగా ఉత్సవాలు





**యూసుఫ్‌గూడా, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పూల పండుగ బతుకమ్మను ఈ ఏడాది కూడా ఆర్యవైశ్య కమ్యూనిటీ ఇంటర్నేషనల్ (ఏవీసీఐ) ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. యూసుఫ్‌గూడా పోలీస్ గ్రౌండ్స్ వేదికగా 25 అడుగుల ఎత్తైన బతుకమ్మను 25 రకాల పుష్పాలతో అలంకరించి, కనివిని ఎరుగని రీతిలో అంబరాన్నంటే ఉత్సవాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది. పూల పరిమళాలతో, పాటల గానంతో, మహిళల నృత్యాలతో ఆ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తి నందా గుప్త, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, ఎమ్మెల్సీ శ్రీనివాస్, పోలీస్ కమాండర్ మురళి కృష్ణ, సెల్వెల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బారావు, విశిష్ట గోల్డెన్ డైమండ్స్ చైర్మన్ పలబట్ల ఆనంద్ తదితర ప్రముఖులు హాజరై అమ్మవారి ఆశీర్వాదం పొందారు. సినీ, రాజకీయ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొనడం ద్వారా ఉత్సవానికి మరింత శోభను చేకూర్చారు. అద్భుతంగా నిర్వహించిన ఈ ఉత్సవం బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొందడం ఆర్యవైశ్య సమాజానికి గర్వకారణంగా నిలిచింది. సంప్రదాయాల పరిరక్షణతో, సమాజ ఐక్యతను ప్రతిబింబిస్తూ, భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమం తెలంగాణ సంస్కృతికి అద్దం పడింది. పూల పండుగను ప్రపంచానికి పరిచయం చేస్తూ, ఆర్యవైశ్య సమాజం తన సామాజిక బాధ్యతను చాటిచెప్పింది.


## ఎలిగేడులో కనకదుర్గ అవతార దర్శనం





**ఎలిగేడు, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండల కేంద్రంలోని శ్రీ భవాని రామలింగేశ్వర ఆలయంలో మంగళవారం దుర్గామాత కనకదుర్గ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ ప్రాంగణంలో కుంకుమ పూజకు విస్తృత ఏర్పాట్లు చేశారు. గ్రామ మహిళలు మంగళహారతులతో మండపానికి తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు .భవాని దీక్ష మాల ధరించిన భక్తులు, గ్రామ ప్రజలు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం కేశెట్టి లింగమూర్తి-రమాదేవి కుటుంబ సభ్యులు అనిల్, శిరీష్, రాఘవేంద్ర, అపర్ణ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మామిడాల రమేష్, బుర్ర అజయ్, పోరండ్ల కుమార్, సత్తు రఘు, శ్రీకాంత్, రమేష్, భవాని దీక్షపరులు పాల్గొన్నారు.

## దుర్గాష్టమి ప్రత్యేక పూజలలో పాల్గొన్న మాజీ మంత్రి



**వనపర్తి సెప్టెంబర్30(నీలగిరి ఎక్స ప్రెస్):**
దుర్గాష్టమి సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాంగల్ రోడ్డులోని నెహ్రూ కమ్యూనిటీ హాల్‌లో సింహసేనా ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింహసేనా ఆధ్వర్యంలో గత 13 ఏళ్లుగా దుర్గామాత నవరాత్రులు నిర్వహించడం హర్షణీయమని పేర్కొన్నారు. పండుగలు ప్రజల్లో భక్తి, ఐకమత్యం పెంపొందిస్తాయని, విజయదశమి ప్రజలకు సుఖసంతోషాలు, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద, కంచ రవి, చిట్యాల రాము, చంద్రశేఖర్, అంజి యాదవ్, కానయపల్లి చంద్రమ్మ, లక్ష్మన్న, సత్యం, సింహసేనా యువత కె.రవి, శ్రీధర్, కార్తీక్, శ్రీకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ, వాహన పూజలు నిర్వహించిన ఎస్పీ శరత్ చంద్ర పవర



**నల్గొండ ,సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారం దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయుధ పూజ చేశారు జిల్లా ప్రజలకు సుఖ, సంతోషాలను ఆకాంక్షించారు ఎం.టి. విభాగంలో వాహనాలకు పూజలు నిర్వహించారు జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, యస్‌బి సీఐ రాము, 2టౌన్ సీఐ రాఘవరావు, ట్రాఫిక్ సీఐ మహా లక్ష్మయ్య, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులతో అందరం ఆయురారోగ్యాలతో ఉండాలి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి సెప్టెంబర్ 30( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
శరన్నవరాత్రుల సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దుర్గామాత ఆశీస్సులు తో ప్రజలందరూ బాగుండాలని అన్నారు.
మంగళవారం రాజపేట, ఏదుల, చెన్నారం, గోపాల్పేట, పొల్కేపహాడ్, బుద్ధారం గ్రామాల్లో ప్రతిష్టించిన దుర్గామాత మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం వితరణలో పాల్గొని స్వయంగా అన్నప్రసాదాన్ని అందజేశారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఏదుల గ్రామంలోని పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ ఇంచార్జ్ సత్యశీల రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, రేవల్లి మండల అధ్యక్షుడు పర్వతాలు, ఏదుల గ్రామ కాంగ్రెస్ నాయకులు సుఖేందర్ రెడ్డి, కొంకి వెంకటేష్, యాపర్ల రాంరెడ్డి, మధుసూదన్ గౌడ్, సురేష్ గౌడ్, సురేందర్, జానకి రాములు, రమేష్, శివన్న, అబ్దుల్లా, అచ్యుత రామారావు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో బాగుండాలని ఆకాంక్షించారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి: గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని సాధించేందుకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం బీజేపీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించిన ఆయన, "గ్రామాభివృద్ధి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారానే సాధ్యమైంది. ఈ విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలి" అని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రశ్నించాలనీ, మోసపూరిత పాలనను ప్రజలకు వివరించాలని అన్నారు. పార్టీ శ్రేణులకు వ్యూహాత్మక దిశానిర్దేశం చేయడానికి బుధవారం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు కరీంనగర్‌కు రానున్నారని తెలిపారు.

# మదనాపురంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ





## అభివృద్ధికి అడ్డుపడితే తాటతీస్తాం : ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**తెలకపల్లి, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మదనాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం ఉదయం ఘనంగా జరిగింది. ఇటీవల టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన స్థానిక నాయకుడు మాధవరం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శివాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం, పార్టీ దిమ్మె వద్ద జెండా ఆవిష్కరించి,



కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ు "తెలకపల్లి మండల్ టీఆర్ఎస్ కంచుకోట అయినా, మదనాపురం గ్రామంలో 30 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ జెండా ఎగరవేయడం గర్వకారణం. గత 20 నెలల్లోనే 1000 కోట్ల నిధులు సమకూర్చాను. అభివృద్ధికి అడ్డుపడితే తాటతీస్తాను" అని ఘాటుగా హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఐదు ఇండ్లు తక్షణమే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ఓటు వేయకపోయినా అభివృద్ధి పనుల్లో ముందుండి తోడ్పడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, ఆలేరు మాజీ సర్పంచ్ వంశవర్ధన్ రావు, మాజీ ఎంపీటీసీ ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బతుకమ్మ ఏర్పాట్లలో నిర్వహణ లోపం





## - మనోహరబాద్ యువత ఆవేదన

**మనోహరబాద్, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ సందర్భంగా మనోహరబాద్ పంచాయితీ పరిధిలో ఏర్పాట్లలో సెక్రెటరీ నిర్వహణ లోపం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. పండుగ రోజున బతుకమ్మలు ఏర్పాటు చేసే స్థలాన్ని శుభ్రం



చేయకపోవడం బాధాకరమని వారు మండిపడ్డారు."తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాల్సిన సందర్భంలో, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు" అని యువత పేర్కొన్నారు. పండుగకు తగిన ఏర్పాట్లు చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# అక్కన్నపేట జడ్పీటీసి స్థానాన్ని ఎస్టీ అభ్యర్థులకు కేటాయించండి

## - కాంగ్రెస్ నేత డీటీ నాయక్ సవాల్



**హుస్నాబాద్, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
"గిరిజనుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే అక్కన్నపేట జడ్పీటీసి జనరల్ స్థానాన్ని ఎస్టీ అభ్యర్థులకు కేటాయించండి" అంటూ కాంగ్రెస్ పార్టీ నేత ధరావత్ తిరుపతి నాయక్ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు సవాల్ విసిరారు. హుస్నాబాద్ మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు లావుడ్యి బిక్య నాయక్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గిరిజన అభివృద్ధికి అహర్నిశీయంగా కృషి చేస్తున్నారు. కానీ కొంతమంది కావాలని అసత్య ఆరోపణలు చేస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారు. రిజర్వేషన్ రోస్టర్ ప్రకారం మార్పులు జరిగాయి తప్ప ఇందులో ఎవరి ప్రమేయం లేదు" అని స్పష్టం చేశారు. "రానున్న ఎన్నికల్లో గిరిజనుల పక్షాన ఎవరు ఉన్నారో ప్రజలు తేల్చుతారు. డిపాజిట్లు గల్లంతు ఖాయం. గిరిజనుల పట్ల చిత్తశుద్ధి ఉందంటే అది కాంగ్రెస్ పార్టీకే ఉంది" అని అన్నారు. కార్యక్రమంలో భూక్య సరోజన, భానోతు భాస్కర్ నాయక్, గుగులోతు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత నిమజ్జనానికి క్రేన్లు ఏర్పాటు చేయండి

## -అంజన్ కుమార్



**కరీంనగర్, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నవరాత్రుల సందర్భంగా దుర్గామాత విగ్రహాల నిమజ్జనానికి క్రేన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. నగరంలోని 66 డివిజన్ల పరిధిలో సుమారు 300 విగ్రహాలు మండపాల్లో ప్రతిష్ఠించబడినట్లు తెలిపారు. చింతకుంట, కొత్తపెల్లి ప్రాంతాల్లో క్రేన్లు లేకపోవడంతో నిమజ్జనంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. అక్టోబర్ 2, 3, 4 తేదీల్లో విగ్రహాల నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చినట్లు అంజన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఎండి ఇమ్రాన్, వీర దేవేందర్ పటేల్, అరుణ్ కుమార్, సందీప్, మనోజ్, రమేష్, శ్రీనివాస్, హరీష్, భక్తులు శంకర్, శివనాద్, శ్రావణ్, రాకేష్, సాయి, అఖిల్, హరి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మాపల్లి గ్రామంలో ఫ్రీ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అమ్రాబాద్, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అమ్రాబాద్ మండలం ఎమ్మాపల్లి గ్రామంలో గ్రామస్థులకు శుద్ధమైన మంచినీటి సౌకర్యం కల్పించేందుకు అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ స్వయంగా ముందుకొచ్చారు. చిక్కుడు బాలయ్య జ్ఞాపకార్థంగా సీబీఎం ట్రస్ట్ సహకారంతో, ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ అనురాధ గారితో కలిసి, తన సొంత నిధులతో ఫ్రీ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించి, మంచి నీటి సౌకర్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అచ్చంపేట ఎమ్మెల్యే కృషి ప్రశంసనీయం అని ప్రజలు అభిప్రాయపడ్డారు.

# పేద కార్మికులకు చీరల పంపిణీ

## బతుకమ్మ, దసరా సందర్భంగా పంపిణీ చేసిన రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శేరిలింగంపల్లిలోని జీహెచ్ఎంసీ పరిధిలో పనిచేస్తున్న పేద మహిళా కార్మికులకు బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ చీరలను అందజేశారు. ఆయన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మహిళలు ఆయన చేతుల మీదుగా చీరలు స్వీకరించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, "ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా పేద మహిళలకు దసరా కానుకగా చీరలు అందించాం. కేసీఆర్ హయాంలో బతుకమ్మ చీరలు అందించేవారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను దగా చేస్తోంది. రెండు చీరలు ఇస్తామని చెప్పి ఒక్క చీరను కూడా ఇవ్వలేదు" అని విమర్శించారు. 'పేదల పట్ల దయా గుణం ఉన్న నాయకుడు కేసీఆర్ మాత్రమే. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పేదల పట్ల సహానుభూతి లేదు. వచ్చే ఎన్నికల్లో భారాస అధికారంలోకి వచ్చి, ఎగ్గొట్టిన చీరలతో సహా మరిన్ని సౌకర్యాలు కల్పిస్తాం" అని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

# పోలింగ్ కేంద్రాలలో నిఘా ఏర్పాట్లపై పరిశీలన

## -కడ్తాల్ మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ గంగాధర్



**కడ్తాల్, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
స్థానిక ఎన్నికల నేపథ్యంలో కడ్తాల్ పోలీసులు భద్రత ఏర్పాట్లపై దృష్టి సారించారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని ఎస్సైలు వరప్రసాద్, చంద్రశేఖర్ లతో కలిసి సీఐ గంగాధర్ పరిశీలించారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనియ సంఘటనలు చోటు చేసుకోకుండా నిఘా కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోలింగ్ బూత్ నెంబర్లు, ఎన్నికల రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండలంలోని ఆయా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు సీఐ తెలిపారు.

# శ్రీశ్రీ సాహితీ కిరీటి పురస్కారం అందుకున్న ఇంజపురి వసంత



**హుస్నాబాద్, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సమాజంలో జరుగుతున్న సమస్యలపై స్పందిస్తూ గజల్ కవయిత్రిగా అనేక రచనలు చేస్తున్న అక్కన్నపేట మండలం కట్కూర్ జెడ్పీ హైస్కూల్ జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు ఇంజపురి వసంతకు శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో జరిగిన సాహితీ సభలో "సాహితీ కిరీటి" పురస్కారం అందజేశారు. పురస్కారాన్ని కత్తిమండ ప్రతాప్ కుమార్, నాళేశ్వరం శంకరం, గడ్డం ఈశ్వరి భూషణం, నూక సంపత్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన కవులు, రచయితలు, గాయకులు వసంతకు అభినందనలు తెలియజేశారు.

# పెద్దపులి నాగారంలో సరస్వతి దేవి పూజ

### చిన్నారులకు పాదపూజలు, నాయకులకు సన్మానం



**మహేశ్వరం, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ దంపతులు సరస్వతి దేవి అలంకరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఘనంగా పాదపూజలు నిర్వహించగా, వివిధ పార్టీ నాయకులను సన్మానించారు.శ్రీకాంత్ మాట్లాడుతూ, "అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరికి జ్ఞానం కలగాలి. మా ముగ్గురు కుమారులు అమ్మవారి దీక్ష తీసుకోవడం ఆనందకరం. గ్రామ ప్రజలందరికీ చదువుల తల్లి ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలి" అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు, యువకులు, వివిధ పార్టీ నాయకులు, యువజన సంఘ నాయకులు పాల్గొని పూజా శోభను పెంచారు.

# వంగూరులో వాలీబాల్ ఫైనల్

### -పడకల్ జట్టు విజయం



**వంగూరు, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వంగూరు మండల కేంద్రంలో మూడు రోజులుగా కొనసాగిన వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ మంగళవారం విజయవంతంగా ముగిసింది. ఫైనల్ పోరులో పడకల్ జట్టు ఫస్ట్ ప్రైజ్‌ను, అచ్చంపేట జట్టు సెకండ్ ప్రైజ్‌ను గెలుచుకుంది. ?30,000 నగదు బహుమతులను అచ్చంపేట యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు క్యామ మల్లయ్య చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు జహంగీర్, పిఈటీ శంకర్, యూసఫ్ ఖాన్, మలేష్ యాదవ్, ప్రదీప్ రావు, మలేష్, ప్రసాద్, హరి ప్రసాద్, కాంగ్రెస్ కార్యకర్తలు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొని క్రీడా ఉత్సాహాన్ని పెంపొందించారు.

# పెద్దపులి నాగారంలో బతుకమ్మ దుంధాం

### అన్నప్రసాదంతో భక్తి శ్రద్ధల ఉత్సాహం



**మహేశ్వరం, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో బిఆర్ఎస్ యువ నాయకుడు బూర్గుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కాళీఘాట్ దుర్గామాత సన్నిధిలో బతుకమ్మ దుంధాం కార్యక్రమం, బొడ్రాయి పోడ చెట్టు వద్ద దుర్గామాత ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమం బ్రహ్మాండంగా సాగింది. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరికీ శాంతి, సుఖం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీజేపీ నేత రెడ్డబోయిన గోపి కీలక సమావేశాలు





**వేములవాడ, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని వేములవాడ అర్బన్ మండలంలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతం, స్థానిక స్థాయిలో వ్యూహాత్మకంగా ముందుకు సాగే విధానంపై చర్చలు జరిపారు. అదే విధంగా, నేడు ముస్తాబాద్ మండల కేంద్రంలో కూడా ముఖ్య నాయకులతో మరో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక రాజకీయ పరిస్థితులు, అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు సమాచారం. రెడ్డబోయిన గోపి నాయకత్వంలో బీజేపీ శ్రేణులు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి.

# ప్రభుత్వంపై ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు



**కమలాపూర్, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో కమలాపూర్‌లో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించిన ఎంపీ ఈటల రాజేందర్, రిజర్వేషన్ల ప్రక్రియపై ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. "ఎంపరికల్ డేటా, డెడికేషన్ కమిషన్, రెండు సభల తీర్మానాల తర్వాత కోర్టుకు వెళ్లొద్దని ఎందుకు అంటున్నారు? కోర్టులో నిలవదు అనే భయం మీకు ఉందా?" అని ప్రశ్నించారు.రాష్ట్రవ్యాప్తంగా అనేక గ్రామాల్లో బీసీలు లేకపోయినా రిజర్వేషన్లు కేటాయించడం, 2011 జనాభా లెక్కల ఆధారంగా తప్పులతడకలా రిజర్వేషన్లు చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. "ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలి. అభ్యర్థులు ఖర్చు పెట్టిన డబ్బుకు బాధ్యత ఎవరిది?" అని ప్రశ్నించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఉంది. కానీ ప్రజలను మోసం చేయడం సరికాదు. అసెంబ్లీలో మద్దతు ఇచ్చిన తర్వాత మళ్లీ అఫిడవిట్ ఎందుకు?" అని వ్యాఖ్యానించారు. "అణగారిన వర్గాలకు నష్టం జరగకుండా మా పార్టీ అండగా ఉంటుంది" అని హామీ ఇచ్చారు.

# ఎన్నికల ఏర్పాట్లపై కరీంనగర్ సీపీ గౌష్ ఆలం దిశానిర్దేశం



**కరీంనగర్, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కమీషనరేట్ కార్యాలయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదల, నవంబర్ 11న ఎన్నికల ప్రక్రియ ముగింపు ఉంటుందని తెలిపారు. ఎలక్షన్ సెల్ ఏర్పాటు, 6 అంతర్-జిల్లా చెక్ పోస్టుల ఏర్పాటు, 50,000కు పైగా నగదు సీజ్, రౌడీషీటర్లపై బైండ్ ఓవర్ చర్యలు చేపట్టాలని సూచించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు శిక్షణ అవసరమైతే అందిస్తామని తెలిపారు. దసరా, దుర్గాదేవి నిమజ్జనం సందర్భంగా రామ్ లీలా మైదానాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ అల్లర్లు నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# సాయి బాబా ఆలయంలో కనకదుర్గ అవతారంతో దీపోత్సవం వైభవం



**ఎలిగేడు, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ఎలిగేడు మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో ఈరోజు దుర్గామాత కనకదుర్గ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ ప్రధాన పూజారి సుజిత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీపోత్సవం భక్తిశ్రద్ధలతో అలరించింది. ఆలయ ప్రాంగణం వెలుగుల వర్షంతో నిండిపోయింది. అమ్మవారి కనకదుర్గ రూపం భక్తులను ఆకట్టుకుంది. ప్రత్యేక అలంకరణతో, పూలతో, దీపాలతో ముస్తాబైన అమ్మవారి మండపం భక్తుల హృదయాలను హత్తుకుంది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని, దీపారాధనలో పాల్గొన్నారు.

# విజయదశమి సందర్భంగా కాషాయ జెండాలతో ధ్వజ అలంకరణ



**ఆమనగల్, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ఆమనగల్ పట్టణంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాషాయ జెండాలతో ధ్వజ అలంకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ప్రారంభించారు.ధ్వజాల తోరణాలతో పట్టణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు కండె హరిప్రసాద్, అప్పం శీను, గుర్రం కేశవులు, దుర్గయ్య, గోరటి నరసింహ, వస్పుల సాయిలు, శ్రీకాంత్ సింగ్, మల్లయ్య, చెన్నకేశవులు, మానయ్య, చుక్క నిరంజన్ గౌడ్, కండె భాస్కర్, గోల్డ్ రాము, రవిరాథోడ్, ఎర్రోవులు మహేష్, పద్మ ప్రశాంత్, శ్రీను నాయక్, వస్పుల రవి, చెక్కల సాయి తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయదశమి ఉత్సవానికి శోభను చేకూర్చారు.

# సర్పంచ్, ఎంపీటీసీ రిజర్వేషన్పై బొమ్మకల్ ఎస్సీ ప్రజల ఆవేదన

### ఎంపీడీవోకు వినతిపత్రం



**హుస్నాబాద్, సెప్టెంబర్ 30(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని బొమ్మకల్ గ్రామంలో గత 35 సంవత్సరాలుగా సర్పంచ్, ఎంపీటీసీ పదవులు ఎప్పటికీ ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వ్ కాలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ప్రభావంతో రిజర్వేషన్లు మారుస్తున్నారని ఆరోపిస్తూ, మంగళవారం సైదాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో గ్రామానికి చెందిన ఎస్సీ వర్గీయులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "సామాజిక న్యాయం కాదనిపించే విధంగా పదవుల రిజర్వేషన్ జరుగుతోంది. ఎస్సీ వర్గానికి పదవులు దక్కకుండా, రాజకీయంగా ప్రభావితమైన మార్పులు జరుగుతున్నాయి. ఇది తీవ్ర అన్యాయం. ఈ అంశంపై త్వరలోనే తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తాం" అని స్పష్టం చేశారు. వినతిపత్రం సమర్పణ కార్యక్రమంలో రుద్రారపు రవితేజ, కిరణ్, కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, న్యాయపరమైన పోరాటానికి సిద్ధమవుతున్నట్లు వారు తెలిపారు.

# రాంలీలా కార్యక్రమాన్ని రాజకీయం చేస్తే ఊరుకోం

### కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

రాంలీలా కార్యక్రమాన్ని రాజకీయ రంగంలోకి లాగితే ఊరుకోబోమని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు. విగ్రహం ఏర్పాటు విషయంలో మార్క్‌ఫెడ్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా గేటుకు తాళం వేసిన ఘటనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రభుత్వ స్థలంలో, మున్సిపల్ నిధులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించాల్సిందే. కాంగ్రెస్ నాయకులను బాధ్యులుగా చూపడం సరికాదు. అనవసర రాద్ధాంతం చేసి లబ్ది పొందాలని చూస్తే ఊరుకోం. అందరం కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం. బీఆర్ఎస్ నాయకులు సహకరించాలి" అని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# కనకదుర్గ అవతారంలో అమ్మవారి దర్శనం

### హెూమం నిర్వహణ భక్తుల సందడి



**కరీంనగర్, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కిసాన్ నగర్‌లో విజయీభవ గణేష్ సేన ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత మంగళవారం కనకదుర్గ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. పూజారి బ్రహ్మశ్రీ వెల్ది ప్రవీణ్ శర్మ నేతృత్వంలో హెూమం నిర్వహించగా, ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ జరగగా, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని శోభాయమానంగా మార్చారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం: రాజేందర్ రావు



**కరీంనగర్, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవాలన్న లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం చేగుర్తి, శ్రావణపల్లి, బహదూర్ ఖాన్ పేట గ్రామాల్లో పర్యటించిన ఆయన, పార్టీ శ్రేణులకు వ్యూహాత్మక దిశానిర్దేశం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు దానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దసరా కానుకగా 4 ఇండ్లను మంజూరు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. ఎన్నికల నిబంధనలు పాటిస్తూ, ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని, అధిక మెజార్టీతో అభ్యర్థులను గెలిపించాలని రాజేందర్ రావు సూచించారు.

# స్థానిక ఎన్నికల షెడ్యూల్‌పై కలెక్టర్ సమీక్ష

## - నాలుగు విడతల్లో పోలింగ్





**కరీంనగర్, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో, ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్, నిర్వహణ అంశాలపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో నాలుగు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. హుజురాబాద్, కరీంనగర్ రెవెన్యూ డివిజన్ల పరిధిలోని మండలాల్లో విడతల వారీగా ఎన్నికలు జరుగుతాయని, సర్పంచ్ ఎన్నికల ఫలితాలు అదే రోజున, ఎంపీటీసీ, జడ్పీటిసి ఓట్ల లెక్కింపు నవంబర్ 11న ఉంటుందని పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ మండల పరిషత్ కార్యాలయాల్లో, కౌంటింగ్ కేంద్రాలు ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల, అంబేద్కర్ స్టేడియం, పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే నామినేషన్, అర్హతలు, వ్యయం తదితర వివరాలు వెల్లడించారు. సమావేశంలో వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొని సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.

# రాంలీలా కార్యక్రమాన్ని అడ్డుకోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ధర్నా




**కరీంనగర్, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాంనగర్ మార్క్‌ఫెడ్ మైదానంలో గత 15 ఏళ్లుగా నిర్వహిస్తున్న రాంలీలా కార్యక్రమాన్ని ఈసారి అడ్డుకోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. గేట్‌కు తాళం వేసిన చర్యను వ్యతిరేకిస్తూ ప్రభుత్వంపై నినాదాలు చేశారు."ఇది హిందువుల ఆధ్యాత్మిక కార్యక్రమం. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకను కావాలని కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటోంది. గతంలో ఇలాంటి ఇబ్బందులు ఎప్పుడూ ఎదురుకాలేదు. ఇప్పుడు మాత్రం మంత్రి, సుడా చైర్మన్ సూచనలతో వేడుకలు నిలిపివేయాలని మార్క్‌ఫెడ్ అధికారులను ఒత్తిడి చేస్తున్నారు" అని హరిశంకర్ ఆరోపించారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని అనుమతులు కల్పించాలి. లేదంటే ప్రజలే తాళాలు పగులగొట్టి కార్యక్రమం నిర్వహిస్తారు. హిందువుల మనోభావాలు దెబ్బతీయడం తగదు" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 డీఎస్పీగా ఎంపికైన మౌనికకు ఘన సన్మానం




**ములుగు, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మల్లంపల్లి మండలానికి చెందిన మౌనిక గ్రూప్-1 ద్వారా డీఎస్పీ ఉద్యోగం సాధించిన సందర్భంగా ములుగు జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపీఎస్ ఆమెను శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "కష్టపడితే ఫలితం వస్తుందనడానికి మౌనిక నిదర్శనం. తెలంగాణ పోలీస్ వ్యవస్థ కీర్తి ప్రతిష్ఠలు పెంచేలా నడుచుకోవాలి" అని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, మౌనిక పట్టుదల ప్రశంసనీయం అని పేర్కొన్నారు. అభినందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ, డిసిఆర్బి డీఎస్పీ కిషోర్ కుమార్, ములుగు డీఎస్పీ రవీందర్, ఇతర అధికారులు, మౌనిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దుర్గామాత ఆలయాల్లో సుడిగాలి పర్యటన

**రామగుండం, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**




దుర్గాష్టమి సందర్భంగా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పలు దుర్గామాత ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొని ప్రజల శాంతి, సమృద్ధి, ప్రాంత అభివృద్ధి కోసం అమ్మవారిని ప్రార్థించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆర్ -1 ఏరియా వర్క్‌షాప్ ఆలయం, జీడికే-1, జీడికే-11 ఇంక్లైన్ ఆలయాలు, ఎన్టీపీసీ పరిధిలోని దుర్గామాత మండపాలు, ఏ-పవర్ హౌస్ వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి దుర్గామాత చిత్రాన్ని బహూకరించారు. కార్యక్రమాల్లో ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, డిప్యూటీ జీఎం జితేందర్ సింగ్, సింగరేణి అధికారులు, కార్మికులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాలు రామగుండం ప్రజల్లో ఉత్సాహాన్ని నింపాయి.'ప్రజల ఆశీర్వాదాలతో, దేవి కృపతో రామగుండం మరింత అభివృద్ధి చెందాలి" అని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# వియన్నాలో తెలంగాణ సంస్కృతి వైభవం

## -ఘనంగా బతుకమ్మ సంబరాలు




**కరీంనగర్, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**




ఆస్ట్రియా రాజధాని వియన్నాలో తెలుగు సంగం ఆస్ట్రియా ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. సంప్రదాయ వేషధారణలో తెలంగాణ మహిళలు తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ ఆడిపాడుతూ, పాటల మాధుర్యం, ఆటల సందడితో వేదికను తెలంగాణ ఊరితనంతో నింపారు. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ పాల్గొనడంతో పండుగ మరింత రంజుగా మారింది. భారత రాయబార కార్యాలయం ఐఎఫ్ఎస్ అధికారి నిధి ధిమన్ ముఖ్య అతిథిగా హాజరై, మహిళలతో కలిసి బతుకమ్మ చుట్టూ ఆడిపాడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. "విదేశాల్లోనూ భారతీయులు తమ మూలాలను మరువకుండా పండుగలు జరుపుకోవడం అభినందనీయం. ఇది తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతిబింబం" అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా గాజుల పండుగను కూడా ప్రత్యేకంగా నిర్వహించారు. పూల వాసన, పాటల మాధుర్యం, భక్తి, ఉత్సాహం అన్నీ కలసి ఆస్ట్రియాలోని బతుకమ్మ సంబరాలను మరపురాని జ్ఞాపకంగా నిలిపాయి. "బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదు, మన మూలాలను గుర్తు చేసే ఆధ్యాత్మిక చిహ్నం" అని ప్రవాస భారతీయులు హర్షం వ్యక్తం చేశారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం




**కరీంనగర్, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఎస్సై ఆర్. రవీందర్ రెడ్డి, ఏఎస్సై ఎన్. భాస్కరచారి, హెడ్ కానిస్టేబుల్ కె. వెంకటేశ్వర్లు ు వీరంతా 35 -42 సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, "పోలీసు ఉద్యోగం సవాళ్లతో కూడినది. దీన్ని విజయవంతంగా పూర్తి చేయడం గొప్ప గౌరవం" అని అన్నారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఎస్సై మామిడి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.


# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు



**కరీంనగర్, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఈవెంట్‌లో భాగంగా ఐవీపీ ఆదేశాల మేరకు వాసవి క్లబ్ వనిత కరీంనగర్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ కాపుల్స్ ప్రెసిడెంట్ జిల్లా జగదీష్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మహిళలు అందంగా బతుకమ్మలు తయారు చేసి పాల్గొన్నారు. వాసవి క్లబ్ వనిత అధ్యక్షురాలు జిల్లా రజిత జగదీష్ మహిళలకు చీరలు అందజేశారు. కార్యవర్గ సభ్యులు వంగల రజిత (సెక్రెటరీ), యమ్సాని కౌసేల్య (ట్రెజరర్) తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలిపారు.

# 'బతుకమ్మ పాటల పల్లకి' పుస్తకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



కరీంనగర్ వాస్తవ్యురాలు అనంతోజు పద్మశ్రీ రచించిన 'బతుకమ్మ పాటల పల్లకి' పుస్తకాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ మంగళవారం ఆవిష్కరించారు. తెలంగాణ జానపద హృదయ స్పందనను అద్భుతంగా అక్షరబద్ధం చేసిన పద్మశ్రీ అభినందనీయురాలని ప్రశంసించారు. తెలంగాణ ప్రాంతీయ సంస్కృతికి పట్టం కట్టే రచనలు మరిన్ని రావాలని సూచించారు. కార్యక్రమంలో కవయిత్రి కుటుంబ సభ్యులు జూపాక మల్లేశం, శాలిని, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమలులో నిర్లక్ష్యం వద్దు

## నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోమవారం నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినందున అన్ని రాజకీయ పార్టీలు తూచుగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే గోడ వ్రాతలు, పత్రికలు, ఫ్లెక్సీలు వెంటనే తొలగించాలని సూచించారు. అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహించరాదని, అవసరమైతే ఎన్నికల అధికారుల అనుమతితోనే కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు. అలాగే, రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం జరుగుతుందని తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిమితిని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించినట్లు కలెక్టర్ వివరించారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా 10,000 కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో సర్పంచి అభ్యర్థికి రూ.2.5 లక్షలు, వార్డు సభ్యులకు రూ.50 వేలుబీ 10,000 కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో సర్పంచికి రూ.1.5 లక్షలు, వార్డు సభ్యులకు రూ.30 వేలు పరిమితిగా ఖరారు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ఖర్చు ఈ పరిమితులకు లోబడి ఉండాలని, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బాదావత్ సంతోష్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.